పలు కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 20 : నల్ల గొండ పట్టణంలోని 7 వార్డుకు చెందిన బీఆ ర్ఎస్ నాయకుడు కూరెళ్ల రమణాచారి సతీ మణి సువర్ణ మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆమె భౌతిక దేహంపై పూలమాల వేసి నివాళులర్పిం చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా పట్టణంలోని 11 వార్డు కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెంద డంతో వారి నివాసంలో కుటుంబ సభ్యు లను పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం మర్రిగూడకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రి మల్లేశ్ తండ్రి మర్రి వెంకటయ్య మృతి చెందడంతో సంతాపం ప్రకటించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నాయ కులు మారగోని గణేశ్, ఐతగోని యాదయ్య, మెరుగు గోపి, వివేక్, దండంపల్లి సత్తయ్య, యుంగంధర్‌రెడ్డి, కంకణాల వెంకట్‌రెడ్డి, బొజ్జ వెంకన్న, గోవింద్‌రెడ్డి, కిరణ్, రవి, యాదయ్య, శంకర్, రాజు, బొజ్జ ఖతర్నాక్ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

- డీంహెచ్‌ఓ శ్రీనివాస్

శాలిగౌరారంలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

శాలిగౌరారం, సెప్టెంబర్ 20 : వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డీంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన అక స్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖాన పరిసరాలు, రికార్డులను పరిశీలిం చారు. అనంతరం వైద్య సిబ్బందితో సమా వేశం నిర్వహించారు. విధి నిర్వహణలో అల సత్వం చేయకూడదన్నారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు అందుబా టులో ఉండి వైద్యం అందించాలని సూచిం చారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, మండల వైద్యాధికారి సూర్యశిల్ప, వైద్య సిబ్బంది ఉన్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి

- మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

క్లాక్‌టవర్ సెంటర్‌లో పార్క్‌ను క్లీన్ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

నీలగిరి, సెప్టెంబర్ 20 : తడి, పొడిచెత్తను పారిశుధ్య వాహనా లకు వేర్వేరుగా అందించాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తెలిపారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం క్లాక్‌టవర్ సెంటర్‌లో పార్క్‌ను , ప్రకాశంబ జార్‌లోని కూరగాయాల మార్కె ట్‌ను క్లీన్ చేయించారు. శానిటేష న్‌పై ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. మటన్, చికెన్ దుకా ణాదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధుల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయొద్దన్నారు. మటన్, చికెన్ దుకాణాదారులు చెత్తను డమ్ముల్లో వేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, సీహెచ్ నాగరాజు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకోవాలి : డీఏఓ

శాఖాపురంలో రైతులతో మాట్లాడుతున్న డీఏఓ శ్రావణ్ కుమార్

నిడమనూరు, సెప్టెం బర్ 20 : వ్యవసాయ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న చేయూ తను రైతులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధి కారి పాల్వాయి శ్రావణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ యూరియా విక్రయ కేంద్రాన్ని, వ్యవసాయ శాఖ కార్యా లయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వల రిజిస్టర్‌ను పరిశీలిం చారు. అనంతరం శాఖాపురంలో పంటల సర్వేలో భాగంగా పంట పొలాలను పరిశీలిం చారు. వరికి మద్దతు ధర, బోనస్ అంశంపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అవసరా లకు అనుగుణంగా యూరియాను అందుబా టులో ఉంచామన్నారు. యూరియా లభ్యత, వినియోగంపై అవగాహన కల్పించారు. ధాన్యం విక్రయ కేంద్రాల ఏర్పాటు విష యమై రైతుల అభిప్రాయాలను తెలుసుకు న్నారు. ఆయన వెంట ఏఓ మునికృష్ణయ్య, నిడమనూరు క్లస్టర్ ఏఈఓ డి.విజయచంద్ర, ముప్పారం క్లస్టర్ ఏఈఓ జి.క్రాంతికుమార్, రైతులు గంటెకంపు వెంకటయ్య, పోలెపల్లి ఇస్రాయెల్, రాజేందర్‌రెడ్డి ఉన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

జానపాటి లక్ష్మణ్(ఫైల్)

పెద్దవూర, సెప్టెంబర్ 20 : కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని లింగంపల్లి గ్రామ సమీపంలో జరిగింది. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన జానపాటి లక్ష్మణ్ ద్విచక్ర వాహనంపై హాలియాకు వెళ్తుండగా లింగంపల్లి దాటగానే ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా వచ్చి లక్ష్మణ్ బైకును ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలు కావడంతో మిర్యాలగూడ ఆస్ప త్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మిర్యాలగూడ నుంచి హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లక్ష్మణ్ మృతి చెందాడు. లక్ష్మణ్ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

SANJEEVANI COLLEGE OF EDUCATION (B.Ed.)
(Recognized by NCTE, Delhi. Permitted by the Govt. of T.S and affiliated to MG University, Nalgonda
Vill & Mdl: KONDAMALLEPALLY, NALGONDA DIST. T.S-508243.

Application are invited for the 25% B-Category B.Ed. Management Seats (2024-2026) from the eligible Candidates. The vacancies as follows.

Mathematics	Physical Science/Biological science	Social Studies/English
06	08	11

The Applications should reach to the office on or before 09-10-2024, Cell: 8074838015, Email: sjvnkmpally@gmail.com
Principal

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలి

నల్లగొండ ఉర్దూ మీడియం పాఠశాలలో డీఈఓ ఆకస్మిక తనిఖీ

నల్లగొండలోని ఉర్దూ మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, సెప్టెంబర్ 20 : ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం ఉండాలని, లేని పక్షంలో సహించేది లేదని డీఈఓ బి.భిక్షపతి అన్నారు. నల్లగొండ మాన్యంచెల్కలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట చేసేవారి వద్దకు వెళ్లి పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే పద్ధతి, పదార్థాలను రుచి చూశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారిలో కొద్ది మంది విద్యార్థులు ఇంటి వద్ద నుంచి భోజనం తెచ్చుకుని తింటున్న లంచ్ బాక్స్‌ను చూసి డీఈఓ ఆశ్చర్యపోయారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువులో విద్యార్థుల పురోగతిని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ అరుంధతి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులున్నారు.

విద్యార్థులకు నాణ్య మైన విద్యనందించాలి

శాలిగౌరారం : విద్యా ర్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి సూచించారు. మండలంలోని వల్లాల గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్‌ను శుక్రవారం ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఇంటర్మీడియట్ విద్యార్థుల వసతి గృహాన్ని పరిశీలించారు. ఎంఈఓ నాగయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలల్లో గ్లోబల్ ఫౌండేషన్ నుంచి వచ్చేవారిని చేర్చుకోవద్దు

రామగిరి : గ్లోబల్ ఫౌండేషన్ హైదరాబాద్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పలు అంశాలల్లో స్వచ్ఛందంగా శిక్షణ ఇస్తా మని వచ్చే వారిని అనుమతించొద్దని, వారిని చేర్చుకోవద్దని డీఈఓ బి.భిక్షపతి ఒక ప్రకట నలో తెలిపారు. ఆ ఫౌండేషన్‌పై ఎంఈఓలు, హెచ్‌ఎంల నుంచి వచ్చిన ఫిర్యాలను దృష్టిలో ఉంచుకుని వాటిని రద్దు చేశామన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానాలకు..

- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి దస్రూనాయక్

నాంపల్లి, సెప్టెంబర్ 20 : విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుతామని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి ఆర్. దస్రూనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. కళాశాల తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఉన్నతమైన స్థానంలో ఉండాలంటే కేవలం విద్యతోనే సాధ్యమని తెలిపారు. ఆయన వెంట ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ముత్యం, వెంకన్న, రజనీకాంత్, ముత్యాలు, సైదయ్య, సృజన్, కుమార్, సురేశ్, ప్రసన్నలత, శైలజ, సమత ఉన్నారు.

చిలుకూరి హరిచందనకు జాతీయ అవార్డు

మిర్యాలగూడ, సెప్టెంబర్20 : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజినీర్స్ పోటీల్లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన హరిచం దనకు జాతీయ అవార్డు లభించింది. యూని వర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్న హరి చందన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ, కెమికల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకుడు సాదం ఐలయ్య గైడెన్స్‌లో పూర్తి చేసిన బీటెక్ ప్రాజెక్టు పరిశోధనకు గుర్తింపు పొందింది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజి నీర్స్, ఉత్తరప్రదేశ్‌లోని అమేదీలోని రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం టెక్నా లజీ సంయుక్తంగా నిర్వహించిన 20వ జాతీయ స్టూడెంట్స్ కెమికల్ ఇంజినీరింగ్ కాంగ్రెస్ 2024 అవార్డుల్లో హరిచందన మూడో బహు మతి సాధించింది. ఈ సందర్భంగా హరిచంద నను పలువురు అభినందించారు.

'పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి'

తిప్పర్తి, సెప్టెంబర్20 : పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్ , నాయకులు మంత్రాల మంగమ్మ, గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, వెంకన్న, లాలయ్య, పరమేశ్, జానయ్య, పోకల రాములు, వెంకన్న, సైదులు, అర్జయ్య, కల్పన, భిక్షం పాల్గొన్నారు.

'పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి'

దామరచర్ల, సెప్టెంబర్ 20 : మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపా యాలు కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, మండల కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పాఠశా లలు, గిరిజన బాలుర పాఠశాలల్లో కనీస వస తులు లేవని, కస్తూర్బా పాఠశాలలో నీటి సదు పాయం లేదని, మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ లేక ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. అన్ని పాఠశా లలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తాసీల్దార్ జవహ ర్‌లాల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. దత్తు, అజయ్‌సాగర్, రాహుల్, వినోద్, విష్ణు, విజ య్‌కుమార్, గిరిధర్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నకిరేకల్, సెప్టెంబర్ 20 : నకిరేకల్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక పట్టణ పద్మశాలి సంఘం భవనంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మూడుదుడ్ల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా సామల గౌరయ్య, చిట్టిపోలు శివలింగం, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి యాదగిరి, సహాయ కార్యదర్శిగా గడ్డం ఉపేందర్, కోశాధికారిగా అలువాల నరేందర్, కార్యవర్గ సభ్యులుగా మిరియాల నర్సయ్య, ముశం శ్రవణ్, రావిరాల నరసయ్య, పెండెం గణేశ్, సంగిశెట్టి తిరుమలేశ, పెండెం యాదగిరి, చిట్టిపోలు శ్రీరంగం, సుంకి యాదగిరి, మూడుదుడ్ల శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చిక్కు చంద్రమౌళి తెలిపారు.

మూడో రోజుకు చేరిన ఆరోగ్య మిత్రల సమ్మె

నీలగిరి, సెప్టెంబర్20 : ప్రైవేట్ ఏజెన్సీల నుంచి మినహాయించి ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉద్యో గులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ కలెక్ట రేట్ ఎదుట ఆరోగ్య మిత్రలు చేస్తున్న సమ్మె శుక్రవారానికి మూడో రోజుకు చేరింది. అంత కుముందు వారు పట్టణంలో ర్యాలీ నిర్వ హించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య మాట్లాడారు. నాయ కులు సలివోజు సైదాచారి, ఆరోగ్యమిత్ర జిల్లా అధ్యక్షుడు గోలి నాగరాజు, కార్యదర్శి బురుగు సైదులు ఆరోగ్యమిత్రలు మల్లయ్య, లింగ స్వామి, గోవింద్‌రెడ్డి, నరేశ్, వేణు, రామలిం గయ్య, భరత్‌రెడ్డి, నాగరాజు, బోజ్యానాయక్, రాధ, ఇందిర, వరలక్ష్మి, సంతోష, రోజా పాల్గొన్నారు.

ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌పై విద్యార్థులకు అవగాహన

చిట్యాల, సెప్టెంబర్ 20 : మండలంలోని వనిపాకల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు ఎన్ఈఆర్ఎ స్‌సీ రిటైర్డు జూనియర్ ఇంజినీర్ తెలగమల్ల రఘు వర్మ ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్మార్ట్ ద్వారా ఉపగ్రహాలను నింగిలోకి ఎలా పంపిస్తారు, రాకెట్ లను ఎలా లాంచింగ్ చేస్తారు, వాటిలో వాడే గణిత ఫార్ములాలు, అక్షాంశ..రేఖాంశాలను ఉప యోగించి ఉపగ్రహాల ద్వారా చాయాచిత్రాలను ఎలా తీస్తారు తదితర విషయాలను ఆయన విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు స్పేస్ ఇంజినీరింగ్‌పై ఆసక్తి కలిగేలా, ఏరోనాటికల్ రిమోట్ సెన్సింగ్ విభాగాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాణాల శ్రీనయాచారి, ఉపాధ్యాయులు దంతూరి సైదులు, గంపల రవీందర్‌రెడ్డి, చొల్లేటి నర్సిం హాచారి, నజీరున్నిసాబేగం, కవిత, విజయ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల : స్థానిక జడ్పీహెచ్ఎస్ 8వ తరగతి విద్యార్థులకు పల్‌రెడ్డి ఫౌండేషన్ అధినేత పల్‌రెడ్డి రాంరెడ్డి సహకారంతో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, మధుమతి, చిలకరాజు శ్రీనివాస్, కోణం శ్రీని వాసు, పద్మజ, కవిత పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

మాడుగులపల్లి, సెప్టెంబర్20 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల మైదానంలో మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. దీనికి స్థానిక ఎస్ఐ శోభన్‌బాబు, ఎంఈఓ బాలాజీనాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బాలికల విభాగంలో అండర్ 14 ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడలు జరుగుతున్నాయి. మాడుగులపల్లి నోడల్ అధికారి వెంకటమ్మ, జడ్పీహెచ్ఎస్ పాములపాడు పీడీ, ఎస్జీఎఫ్ కన్వీనర్ రవీందర్, జడ్పీహెచ్ఎస్ ఆగామోత్కూరు పీడీ గురువయ్య పాల్గొన్నారు.

'హాలియా మున్సిపాలిటీలో భర్తల పెత్తనమేంది?'

హాలియా, సెప్టెంబర్ 20 : హాలియా మున్సిపాలిటీలో కౌన్సిల్ సభ్యులు కాని వారు పెత్తనం చెలాయిస్తున్నారని శుక్రవారం మున్సిపాలిటీ 3 వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. హాలియా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు మహిళలకు కట్టబెట్టారు కానీ వారు కార్యాలయానికి రాకుండా మున్సిపల్ పాలక వర్గంతో సంబంధం లేని వాళ్ల భర్తలు వచ్చి మున్సిపాలిటీలో పెత్తనం చెలాయిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని కార్యాలయంలోనికి అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

కేజేఆర్ కాలనీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సస్పెన్షన్

దామరచర్ల, సెప్టెంబర్ 20: మండలంలోని కేజేఆర్ కాలనీ అటవీశాఖ బీట్ ఆఫీసర్ ఎం.ముఖేశ్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా అటవీశాఖ డిప్యూటీ కన్జర్వేటర్ రాజశేఖర్ ఉత్తర్వులు జారీచేశారు. మిర్యాలగూడ రేంజ్ దామరచర్ల సెక్షన్ కేజేఆర్ కాలనీ బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ముఖేశ్ అటవీ భూముల ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయక పోవడం, విషయం ఉన్నతాధికారులకు తెలుపక పోవడం పట్ల సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. దిలావర్‌పూర్, కేజేఆర్ కాలనీ పారెస్టులో జరుగుతున్న ఆక్రమణలపై ఇప్పటికే ఫారెస్ట్ రేంజ్ అధికారి సీహెచ్ రాములును సస్పెండ్ చేయడంతో పాటు బీట్ ఆఫీసర్ ముఖేశ్‌పై వేటు పడింది.

'మున్సిపల్ కార్మికులకు 26 వేల వేతనం ఇవ్వాలి'

చండూరు, సెప్టెంబర్ 20 : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వా లని సీఐటీయూ మండల కన్వీనర్ ధనుం జయ గౌడ్ డిమాండ్ చేశారు. చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట శక్రవారం కార్మికులతో కలిసి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీ ఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఎనమిది గంటల పని విధానం అమలు చేయాలన్నారు. ప్రమాదంలో మర ణించిన వారికి రూ.25లక్షల బీమాను అమలు చేయాలని కోరారు. అనంతరం కమిషనర్‌కు వినతిపత్రం ఆందజేశారు. ఈ సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటేశం, లింగయ్య, కత్తుల సైదులు, అలివేలు, కళమ్మ, ముత్తమ్మ, రవమ్మ పాల్గొన్నారు.

వలసదారుల ఓట్లను తొలగించాలి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 : ఓటరు జాబితా నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన వల సదారుల ఓట్లను తొలగించాలని పట్టణ కేంద్రంలోని గ్రామస్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్ అధ్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఓటరు జాబితా తయారీలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.

ఎరువులను ఈ పాస్ మిషన్ ద్వారా విక్రయించాలి : ఏడీఏ

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్20 : ఎరువులు, క్రిమిసంహారక మందులను ఈ పాస్ యంత్రం ద్వారా విక్రయించాలని వ్యవసాయ ఏడీఏ భూక్యా దేవిసింగ్ అన్నారు. రైతు వేదికలో ఎరువులు, క్రిమి సంహారక ముందుల దుకాణాదారులతో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతులకు యూరియాను ఎంఆర్‌పీ ధరలకే విక్రయించాలని, క్రయ విక్రయాలు ఎప్పటికప్పుడు రికార్డుల్లో రాయాలని సూచించారు. ఏఓ సైదానాయక్ పాల్గొన్నారు.

వృద్ధురాలిని ఆశ్రమానికి తరలింపు

నకిరేకల్, సెప్టెంబర్ 20 : పట్టణంలోని బైపాస్ తాటికల్ ప్లైఓవర్ కింద వెంట్రప్రగడ అంజమ్మ (73) భిక్షమెత్తుతూ 15 రోజు లుగా తిరుగుతున్నది. ఈ సమాచారాన్ని స్థానిక అంగన్‌వాడీ టీచర్ మహిళా శిశు విక లాంగుల, వయోవృద్ధుల శాఖ టోల్ ఫ్రీ నంబర్ 14567 కు సమాచారం అందిం చారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సక్కు బాయి ఆదేశాల మేరకు ఆ శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి మునగాల నాగిరెడ్డి అక్కడకు చేరు కున్నారు. వృద్ధురాలి వివరాలు సేకరించి ఆమెను సూర్యాపేటలో గల అన్నపూర్ణ చారి టబుల్ ట్రస్ట్ ఆశ్రమానికి తరలించారు. వారి వెంట కానిస్టేబుల్ సుదర్శన్‌రెడ్డి, బీమనపల్లి శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు.

ఎఫ్‌సీఐలో కంటి వైద్య శిబిరం

నల్లగొండ, సెప్టెంబర్ 20 : స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని భారత ఆహార సంస్థ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అగర్వాల్ కంటి ఆస్పత్రికి చెందిన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. ఆ సంస్థ క్వాలిటీ కంట్రోల్ ఏజీఎం రాఘవేంద్ర సింగ్, కేఎన్‌కే ప్రసాద్, రఘుపతి, రవి కుమార్, రాజేశ్, జయ కుమార్, పట్నాయక్, సతీశ్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ నూతన కమిటీ

కట్టంగూర్, సెప్టెంబర్ 20 : మండల ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ నూతన కమి టీని శుక్రవారం కట్టంగూర్‌లో జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా వేముల బొబ్బిలిరాజా, ప్రధాన కార్యదర్శిగా గుడిసె రవి, కోశాధికా రిగా కాడింగ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నక్క జానయ్య. గుమ్మడివెల్లి శ్రీనివాస్, జిల్లేపల్లి వెంకట్, వేణు, నాగోజు వెంకటాచారి, యల్మకంటి వెంకన్న, వీరా లాల్, సత్యనారాయణచారి, సాయికుమార్, శ్రీను, తుకారాం, సేరేశ్, కొండయ్య, మేడి చిన్నబాబు, సిగ శ్రీను, విక్టరీ, సతీశ్, రవి, కోటేశ్ పాల్గొన్నారు.

జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడికి సన్మానం

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్ 20 : ఆఖిల భారత యాదవ మహా సభ జిల్లా అధ్యక్షు డిగా ఇటీవల ఎన్నికైన ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్‌ను గుడిపల్లి మండల యాదవుల శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో చేగొండి రామలింగం, జానాపాటి రామ లింగం, బండారు యాదయ్య, పడాల సైదులు, పోలె వెంకటయ్య, శ్రీను, సాయి, రాజు, స్వామి పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతలను పూర్తి చేయాలి

- మంత్రులకు సీపీఐ, సీపీఎం వినతి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

చందంపేట, సెప్టెంబర్ 20 : ఫ్లోరైడ్, కరువు పీడిత ప్రాంతమైన నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం ఎస్ ఎల్‌బీసీని సందర్శించడానికి వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంక ట్‌రెడ్డికి వేర్వేరుగా సీపీఐ, సీపీఎం నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ఈ ప్రాంత రైతులకు సాగు, తాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సుమారు 2.20 టీఎంసీల నీటి సామర్థ్యం కలిగిన పెండ్లిపాకల ప్రాజెక్టు పనులు నిలిచి పోయాయని, ఈ ప్రాజెక్టు కింద 950 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించి పనులు చేపట్టాలన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో నాయకులు నెల్లికంటి సత్యం, ఉజ్జిని యాదగి రిరావు, రత్నాకర్‌రావు, పల్లా దేవేందర్‌రెడ్డి, సీపీఎం నాయకులు సుధాకర్‌రెడ్డి, తుమ్మల వీరా రెడ్డి, అయిలయ్య, మల్లేశం, బండ శ్రీశైలం, నాగిరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

భార్య, కొడుకే హత్య చేశారు

- చెర్కుపల్లి హత్య కేసు నిందితుల రిమాండ్

కేతేపల్లి, సెప్టెంబర్ 20 : మండలంలోని చెర్కుపల్లిలో ఈ నెల 17 జరిగిన హత్య కేసుకు సంబంధించిన ఇద్దరు నిందితులను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపారు. శాలిగౌరారం సీఐ కె.కొండల్‌రెడ్డి, స్థానిక ఎస్ఐ శివతేజ తెలిపిన వివరాల ప్రకారం...ఈ నెల 17న చెర్కుపల్లి గ్రామానికి చెందిన పిట్టల సైదులు(48)ను భూమి పట్టా విషయంలో అతడి భార్య ప్రమీల, కుమారుడు నవీన్ కలిసి రోకలిబండతో తలపై బలంగా కొట్టారు. దీంతో తీవ్ర రక్తస్రావం జరిగి సైదులు అక్కడికక్కడే మరణించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం మండలంలోని కొండకిందిగూడెం గ్రామ శివారులో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను సీఐ, ఎస్ఐ తమ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. తల్లీ కొడుకు కలిసి సైదులును హత్య చేసినట్లు అంగీకరించారు.

పాఠశాల నిధులు 50శాతం విడుదల

రామగిరి, సెప్టెంబర్ 20 : 2024-25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలకు తొలి విడుతగా ప్రభుత్వం అందించాల్సిన 50శాతం నిధులు మంజూరయ్యాయి. వాటికి సంబంధిం చిన నిధులను ఈ నెల 18న జిల్లా విద్యాశాఖకు విడుదల చేయడంతో శుక్రవారం నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 1, 313 పాఠశాలల కెనరాబ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేతినుంచి పెట్టే ఖర్చు తగ్గిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 11న నమస్తే తెలంగాణ జిల్లా ఎడిషన్‌లో 'స ర్కార్ స్కూళ్లకు నిధుల్లేవ్' అనే వార్త ప్రచురించిన విషయం తెలిసిందే. తమ సమస్యలను పరి ష్కరించేలా కృషి చేసిన నమస్తే తెలంగాణకు పలువురు హెచ్‌ఎంలు ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని వినతి

పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్ 20 : మండలం లోని కోనమేకల వారి గూడెం ప్రాథమిక పాఠ శాల టీచర్ చైతన్య అక్రమ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని యూటీఎఫ్ మండల అధ్య క్షులు శ్రీనువాస్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయుడికు వినతి పత్రం అందజేశారు. ఇక్కడి నుంచి కనగల్ మండల పర్వతగిరికి అక్రమంగా బదిలీ అయ్యారని, దాంతో ఇక్కడ పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉపాధ్యాయులు వెంకటయ్య, సైదులు, రాంబాబు తదితరులు ఉన్నారు.

జమిలి ఎన్నికల విధానం సరైంది కాదు : సీపీఎం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 20 : జమిలీ ఎన్ని కల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపడం సరైంది కాదని సీపీఎం జిల్లా సభ్యుడు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు అన్నారు. స్థానిక ఆ పార్టీ సమావేశంలో శుక్రవారం పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్ష పార్టీలు జమిలీ ఎన్ని కలు సరైంది చెబుతున్నా మోదీ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదన్నారు. వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, చింతపల్లి బయ్యన్న, దండు రవి, అర్ధం శ్రీను, దండు నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో అవగాహనకే పోస్టర్ పెయింట్ పోటీలు

డీఈఓ భిక్షపతి, సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య

దేవరకొండ బాలికల ఉన్నత పాఠశాలకు ద్వితీయ బహుమతి అందజేస్తున్న అధికారులు రామచంద్రయ్య, సుధాకర్

రామగిరి, సెప్టెంబర్ 20: విద్యార్థుల్లో శారీరక, మానసిక, ఉద్వేగ పరమైన మార్పులతోపాటు హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహనకే పోస్టర్ పెయింట్ పోటీలు నిర్వహించినట్లు డీఈఓ బి.భిక్షపతి, విద్యాశాఖ సమగ్రశిక్ష కోఆర్డినే టర్, క్వాలిటీ కోఆర్డినేటర్ ఆర్.రామచం ద్రయ్య తెలిపారు. జిల్లా విద్యాశాఖ, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకా రంతో శుక్రవారం నల్లగొండలోని డైట్ సమా వేశ మందిరంలో కౌమార విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులకు పోస్టర్ మేళా నిర్వహిం చారు. 83 పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. సాయంత్రం జరిగిన ముగిం పులో ఉత్తమ ప్రతిభ చూపిన పాఠశాలలకు బహుమతులను ఆర్.రామచంద్రయ్య అందజేశారు. **విజేతలు వీరే :** ప్రథమ బహుమతి - కె.శరణ్య 10వ తరగతి సన్‌షైన్ హైస్కూల్ చండూర్, ద్వితీయ బహుమతి డి.లక్ష్మి, 9వ తరగతి జడ్పీహెచ్ఎస్ (జి) దేవరకొండ నిలిచారు. వీరికి మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

- వైద్యురాలి నిర్లక్ష్యంతోనే చనిపోయిందని బంధువుల ఆందోళన

ప్రైవేటు దవాఖాన ఎదుట ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు

మిర్యాలగూడ, సెప్టెంబర్20 : పట్టణంలో చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందగా, వైద్యురాలి నిర్లక్ష్యంతోనే చనిపోయిందని మృతు రాలి బంధువులు శుక్రవారం ఆ ప్రైవేట్ దవాఖాన ఎదుట ఆందోళన చేశారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంకు తండాకు చెందిన దనావత్ మౌనిక(29)కి పురిటి నొప్పులు రావటంతో ఈ నెల 15న మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వైద్య పరీ క్షలు చేసిన డాక్టర్ సదరు మహిళకు ఈ నెల 16న ఆపరేషన్ చేయగా మగ శిశువుకు జన్మ నిచ్చింది. ఈ నెల 17 మహిళ ఆరోగ్య పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం పట్ట ణంలోని మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా శుక్రవారం మృతి చెందింది. దీంతో కాన్పు చేసిన డాక్టర్ నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతోనే మౌనిక మృతి చెందిందని బంధువులు, కుటుంబ సభ్యులు దవాఖాన ఎదుట ఆందో ళన చేశారు.

'నియోజకవర్గ స్థాయిలో ఫ్రీజర్ మార్చురీని ఏర్పాటు చేయాలి'

త్రిపురారం, సెప్టెంబర్ 20 : నాగార్జునసా గర్ నియోజకవర్గ స్థాయిలో చనిపోయిన మృతదేహాలను భద్రపరడానికి ప్రభుత్వ దవా ఖానల్లో ఫ్రీజర్ మార్చురీని ఏర్పాటు చేయా లని సామజిక కార్యకర్త మేనపల్లి పాండురం గారావు కోరారు. మండల కేంద్రంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. చనిపోయిన వారి బంధువులు విదేశాల్లో ఉంటే వారు రావ డానికి రెండురోజులు పైగా సమయం పడు తుందని, అప్పటి వరకు మృతదేహాలను భద్ర పరచడానికి నియోజకవర్గ స్థాయిలో ఫ్రీజర్ మార్చురీలు లేవని అన్నారు. వెంకటచారి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో లోప పోషణపై పర్యవేక్షణ చేయాలి

మాట్లాడుతున్న నిర్మల

నీలగిరి, సెపెంబర్ 20 : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నా రుల్లో లోప పోషణపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తగిన సూచనలు, సలహాలు అందజేయాలని నల్లగొండ ఐసీడీఎస్ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క సెక్టార్ పరిధిలోని ఇందిరానార్గ్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యూహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఫి.ఫాతిమా, పోషణ్ అభియాన్ అధికారి శ్రీదేవి, సూపర్‌వైజర్ జయమ్మ, ఏఎన్ఎం నళిని, అంగన్‌వాడీ టీచర్లు దేప వాణిశ్రీ, శారద, పుష్పలత ఆశ వర్కర్లు, సంధ్య పాల్గొన్నారు.